



● జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తెలంగాణ ఆవిర్భావ స్తూపం

పదేళ్ల ఆవిర్భావ.. సంబురం



● జిల్లాకేంద్రంలోని అమరవీరుల స్తూపం

- జిల్లాలో నేడు రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన పోరాటాల గడ్డ
- ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన జిల్లావాసులు
- ప్రత్యేక పాలనలోనూ అభివృద్ధికి ఆమడ దూరమే..
- దశాబ్ది ఉత్సవాలకు సర్వంసిద్ధం చేసిన జిల్లా అధికార యంత్రాంగం
- జిల్లాకేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించేందుకు అధికారుల ప్రత్యేక ఏర్పాట్లు





ఆదిలాబాద్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): సకల జనులు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను జిల్లాలో ఘనంగా జరుపుకునేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. ఆనాడు తొలి, మలిదశ ఉద్యమంలో ముందుండి పోరాడిన జిల్లా ప్రత్యేక స్థానంలో నిలిచింది. సకల జనులను చైతన్యం చేసిన జై తెలంగాణ నినాదం ఇప్పటికీ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపుతుంది. ఎన్నో ఉద్యమాలకు ఊపిరిలూదిన పోరాటాల గడ్డ ఆదిలాబాద్ అంటేనే ఉద్యమకారుల అడ్డాగా మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జల్ జంగల్ జమీన్ నినాదంతో విముక్తి కోసం పోరాడిన ఆదివాసీల ముద్దుబిడ్డ కొమురంభీం రాంజీగోండుల స్ఫూర్తిగా తెలంగాణ ఉద్యమాని కి జిల్లా నుంచే తొలి అడుగులు పడినట్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ ఉద్యమాన్ని ముందుండి నడిపించాడు. ఉత్తర తెలంగాణ ముఖ ద్వారమైన ఆదిలాబాద్ ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిందని చెప్పవచ్చు. ఇప్పటికి ఇంద్రవెల్లి అమరవీరుల గడ్డపై నుంచే రాష్ట్ర ప్రభుత్వం, పాలకులు పలు సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం సెంటిమెంటుగా భావిస్తున్నారు. అయితే కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కుల సంఘాలు, జేఏసీ, సబండ వర్గాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర పదేళ్ల ఆవిర్భావ సంబురాలను ఆదివారం జిల్లాలో ఘనంగా జరుపుకునేందుకు అధికారులు సర్వంసిద్ధం చేశారు.

అమరవీరులకు నివాళులు

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహం సమీపంలో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. అమరవీరుల స్తూపం వద్ద ప్రత్యేకంగా పూలతో అలంకరణ చేసి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. అలాగే పట్టణంలోని ప్రధాన కూడళ్లయిన కొమురంభీం చౌక్, ఎన్టీఆర్‌చౌక్, వినాయక్‌చౌక్, నేతాజీ చౌక్, అంబేద్కర్ చౌక్, శివాజీ చౌక్, పంజాబ్ చౌక్, బాబుజగ్జీవన్ రావు చౌక్, కొండాలక్ష్మణబాపూజీ చౌక్‌లతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆదివారం ఉదయం 8.30గంటలకు అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ రాజార్షిషా నివాళులర్పిస్తారు. ఆ తర్వాత 8.40 గంటలకు తెలంగాణ చౌక్ వద్ద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు. 9గంటలకు కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ రాజార్షిషా జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 9.05 గంటలకు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

1,523 రోజులు రిలే నిరాహార దీక్షలు

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకునేందుకు ఎందరో మంది ఉద్యమకారులు జిల్లా కేంద్రంలో రిలే నిరాహర దీక్షలు, నిరసనలు, రాస్తారోకోలు, వంటావార్పు, బతుకమ్మ ఆటలు, పాటలు, కలెక్టరేట్ ముట్టడిలతో ఆందోళన కార్యక్రమాలను చేపట్టారు. ముఖ్యంగా కళాకారుల ఆట పాటలు, ధూందాం ఉద్యమానికి ఆకర్షణీయంగా నిలిచాయి. కొన్ని సందర్భాల్లో ఉద్యమకారులు పోలీసుల మధ్య ఉద్రిక్తత పరిస్థితులకు కూడా దారి తీసింది. ఒక రోజు రెండు రోజులు కాదు ఏకంగా 1,523 రోజులు రిలే నిరాహర దీక్షలను చేపట్టిన ఘనత జిల్లా ఉద్యమకారులకు దక్కుతుంది. ఆర్అండ్‌బి విశ్రాంతి భవనం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కారింగుల దామోదర్ ఆధ్వర్యంలో నిరంతరంగా కొనసాగాయి. రిలే నిరాహర దీక్షలకు తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు ప్రొఫెసర్ కొదండరాం, పలువురు ముఖ్య నేతలు జిల్లాలో పర్యటించి మద్దతును ప్రకటించారు. ముఖ్యంగా 2011లో జైనథ్ మండలం బోరజ్ వద్ద వేలాది మంది ఉద్యమకారులతో చేపట్టిన 44వ జాతీయ రహదారి మహాదిగ్బంధం కార్యక్రమంతో జాతీయ రహదారిపై కిలో మీటర్ల మేర ఇరు రాష్ట్రాలకు రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. దీంతో దేశవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమ తీవ్రతపై జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసింది.

త్యాగాల ఫలితమే..

ఎందరో మంది ఉద్యమకారుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రమని చెప్పవచ్చు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా సబండ వర్గాలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పిడికిలి బిగించి పోరాటం చేశారు. మునుపెన్నడూ లేనివిధంగా కుల సంఘాలు ఉద్యమంలో కీలకపాత్రను పోషించాయి. అయితే రాష్ట్ర సాధన కోసం కొంతమంది జిల్లావాసులు ప్రాణత్యాగం కూడా చేశారు. ముఖ్యంగా తలమడుగు మండలం కుచ్లాపూర్ గ్రామానికి చెందిన దర్శనాల సంతోష్, బరంపూర్ గ్రామానికి చెందిన కృష్ణపెల్లి సంతోష్, ఎడపెల్లి దత్తు, ఇచ్చోడ మండలం బోరిగామ గ్రామానికి చెందిన ఎనుగుల భూమారెడ్డి, ఖోడద్ గ్రామానికి చెందిన కంటిక సుధాకర్ మరెందరో మంది ఆత్మ బలిదానాలు చేసుకున్న వెలుగులోకి రాలేదు. కొందరు ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమానికి ఆకర్షితులై సర్వం కోల్పోయిన దాఖలాలూ ఉన్నాయి. మరికొంత మంది ప్రభుత్వ ఉద్యోగాన్నే వదులుకుని ఉద్యమంలో అంకితభావంతో పనిచేశారు. ఇలా ఎంతోమంది ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్ర కల సాకారమైందని చెప్పక తప్పదు.

అభివృద్ధి అంతంత మాత్రమే..

తెలంగాణ రాష్ట్ర కల సాకారమైతే తమ బ్రతుకులు బాగుపడుతాయని ఎందరో మంది భావించి కొట్లాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలోనూ అభివృద్ధి అంతంత మాత్రంగానే కనిపిస్తుంది. ప్రభుత్వం, పాలకులు మారిన తమ తలరాతలు మారలేవన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికి జిల్లాలో ఎన్నో మారుమూల గ్రామాలకు రోడ్డు, విద్యుత్, తాగునీటి సౌకర్యం కనిపించడం లేదు. వెనుకబడిన జిల్లాగా పేరున్న ఆదిలాబాద్ ప్రత్యేక రాష్ట్రంలోనే మూడు ముక్కలైన అభివృద్ధికి నోచుకున్నట్లు కనిపించడం లేదు. గడిచిన పదేళ్లలో ఏఒక్క పరిశ్రమను జిల్లాలో నెలకొల్పిన దాఖలాలు లేవు. ఇప్పటికి జిల్లాలో పత్తి రైతుల ఆత్మహత్యలు, ఆందోళనలు కొనసాగుతునే ఉన్నాయి. శాశ్వత సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. ముఖ్యంగా సీసీఐ పరిశ్రమతో పాటు ఆదిలాబాద్ - ఆర్మూర్ రైల్వేలైన్, ఎరోడ్రమ్ నిర్మాణం కలగానే మారింది. ఉట్నూర్‌కు గిరిజన యూనివర్సిటీ వచ్చినట్లే వచ్చి చేజారి పోయింది. దీంతో ఆదివాసీలకు ఉన్నత విద్య అవకాశాలు అందని ద్రాక్షగానే మారింది.



జిల్లాకేంద్రంలో విద్యుత్ కాంతులతో మున్సిపల్ కార్యాలయం



విద్యుత్ కాంతుల వెలుగులో దర్శనమిస్తున్న తెలంగాణ చౌక్



విద్యుత్ కాంతుల వెలుగులో విరజిల్లుతున్న సమీకృత కలెక్టరేట్ కార్యాలయం

నేడు రాజ్‌గోండు సేవా సమితి నాయకుల సమావేశం

ఉట్నూర్, జూన్ 1: రాజ్‌గోండు సేవా సమితి ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం ఉట్నూర్‌లోని గుసాడిగుట్ట రాజ్‌గోండు సేవా సమితి భవన్‌లో ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషంరావు ఒక ప్రకటలో తెలిపారు. నాయకులందరు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

ఇచ్చోడలో పశువుల వారసంత నిలిపివేత

ఇచ్చోడ, జూన్ 1: మండల కేంద్రంలో ప్రతీ సోమవారం నిర్వహించే బైల్‌బజార్(పశువుల) వారసంత నిలిపివేస్తున్నట్లు గ్రామపంచాయితీ ఈవో సూర్యప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బక్రీద్ పర్వదినం ముగిసేవరకు కొనసాగదన్నారు.

GMR
జిఎమ్ఆర్ హైదరాబాద్ విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్
25/1, స్కిప్ హౌస్, మ్యూజియం రోడ్, బెంగళూరు 560 025.
కన్సెషనర్ యొక్క ప్రమోటర్స్: జిఎమ్ఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్.
CIN U45201KA2009PTC050109

పంతంగి టోల్ ప్లాజా (కి.మీ 60 + 650), కొర్లపహాడ్ టోల్ ప్లాజా (కి.మీ 118 + 250) మరియు చిల్లకల్లు టోల్ ప్లాజా (కి.మీ 205 + 025) ల వద్ద తేది 3 జూన్ 2024 నుండి అమలు చేయబడనున్న టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణకు సంబంధించిన బహిరంగ ప్రకటన.

1. ప్రజానీకానికి అందరికీ ఇందు మూలంగా తెలియచేయునది ఏమనగా టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణకు సంబంధించిన NHAI అనుమతి లెటరు తేది 26.03.2024 ప్రకారం, జాతీయ రహదారి నెం. 9 (కొత్త నెం. 65) యొక్క హైదరాబాద్ విజయవాడ సెక్షన్ కి.మీ 40.00 నుండి కి.మీ 221.500 నకు సంబంధించి, తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి జిల్లా పరిధి లోని పంతంగి టోల్ ప్లాజా (Chainage: km 60 + 650), నల్గొండ జిల్లా పరిధిలోని కొర్లపహాడ్ టోల్ ప్లాజా (Chainage:km 118 + 250) మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల ఎన్.టి.ఆర్ జిల్లా పరిధిలోని చిల్లకల్లు టోల్ ప్లాజా (Chainage:km 205 + 025) ల వద్ద వినియోగదారుని ఫీజు యొక్క వార్షిక సవరణ దిగువ తెలిపిన విధంగా తేది 3 జూన్ 2024 నుండి వర్తించును.

(Amount in Rs.)

వాహనం రకం	(60 + 650 కి.మీ) గ్రామం - పంతంగి			(118 + 250 కి.మీ) గ్రామం - కొర్లపహాడ్			(205 + 025 కి.మీ) గ్రామం - చిల్లకల్లు		
	సింగిల్ జర్నీ	రిటర్న్ జర్నీ	నెలసరి పాస్ (50 ట్రిప్స్)	సింగిల్ జర్నీ	రిటర్న్ జర్నీ	నెలసరి పాస్ (50 ట్రిప్స్)	సింగిల్ జర్నీ	రిటర్న్ జర్నీ	నెలసరి పాస్ (50 ట్రిప్స్)
కార్, జీపు, వ్యాన్ లేదా లైట్ మోటారు వాహనం	95	145	3200	130	195	4335	110	160	3610
లైట్ కమర్షియల్ వాహనం, లైట్ గూడ్స్ వాహనం లేదా మినీ బస్	150	230	5055	205	310	6880	170	255	5700
బస్ లేదా ట్రక్ (2 యాక్సిల్)	315	470	10455	430	640	14265	355	530	11785
హెచ్‌సిఎమ్/ఇఎమ్‌వి లేదా మల్టి యాక్సిల్ వాహనం (ఎమ్ఎవి) (3 నుండి 6 యాక్సిల్)	485	725	16155	665	995	22120	545	820	18215
పెద్ద వాహనాలు (7 లేదా మరిన్ని యాక్సిల్స్)	605	910	20225	825	1240	27525	685	1025	22810

టోల్ ప్లాజాకు 20 కి.మీ సరిహద్దు పరిధిలో నివసిస్తున్న మరియు నాన్ కమర్షియల్ ఉద్దేశ్యం ప్రకారం రిజిస్టరు చేసుకున్న స్థానిక కారు/జీపు/వాన్ వాహనాలకు 2024-25 సం॥ నకు గాను రూ. 340/- నెలసరి పాస్ వర్తిస్తుంది.

2. పైన పేర్కొనబడిన రేట్లు
   i) పంతంగి టోల్ ప్లాజా వద్ద 45.45 కి.మీ రహదారి పొడవు మరియు 51.60 కోట్ల ఖర్చుతో నిర్మించిన 4 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 49.45 కి.మీ పొడవునకు వర్తించబడును.
   ii) కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద 67.130 కి.మీ రహదారి పొడవు మరియు 60.00 కోట్ల ఖర్చుతో నిర్మించిన 5.15 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 72.280 కి.మీ పొడవునకు వర్తించబడును.
   iii) చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద 50.780 కి.మీ రహదారి పొడవు మరియు 62.22 కోట్ల ఖర్చుతో నిర్మించిన 9 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 59.780 కి.మీ పొడవునకు వర్తించబడును.
3. పైన పేర్కొన్న టోల్ ప్లాజాల వద్ద దిగువ తెలిపిన రాయితీలు వర్తింపబడును.
   i) తిరుగు ప్రయాణానికి సంబంధించి టికెట్ కొనుగోలు చేసిన సమయం నుండి 24 గంటల సమయం వరకు అన్ని రకాల వాహనాలకు రుసుములో 25% మినహాయింపు వర్తించును.
   ii) నెలసరి పాస్ తీసుకున్న వాహన దారులు పాస్ ధర చెల్లించిన దగ్గర నుండి ఒక్కనెలలో 50 లేదా అంతకంటే ఎక్కువ ఒక వైపు ట్రిప్పులు వాడుకునే అన్ని రకాల వాహనాలకు రుసుములో 33% మినహాయింపు వర్తించును.
   iii) టోల్ ప్లాజా కు 20 కి.మీ పరిధిలో నివసిస్తూ నాన్ కమర్షియల్ ఉద్దేశ్యం ప్రకారం రిజిస్టరు చేసుకున్న స్థానిక వాహనాలకు ఒక్కకాలెండరు నెలకు నెలసరి పాస్ రేటు రూ. 340/-
4. టోల్ రుసుము మినహాయింపు ఇచ్చిన వాహనాల యొక్క లిస్టు తేది: 06.06.2012 న ఫీ నోటిఫికేషన్‌లో ఇవ్వబడింది.
5. పరిమితికి మించి బరువు కలిగిన వాహనాలపై పది రెట్లు అదనపు ఫీజు వర్తించును మరియు అదనపు బరువు ను తీసివేసిన తరువాతే రహదారిపై సదరు వాహనమును అనుమతించబడును.
6. తేది: 09.10.2009 నాటి కన్సెషన్ అగ్రిమెంట్ ప్రకారం కన్సెషన్ పీరియడ్ 2035 సం. వరకు కొనసాగబడును. కన్సెషన్ అగ్రిమెంట్ కాల పరిమితి పూర్తి అయిన పిమ్మట టోల్ ఫీజు 40% కు తగ్గించబడును.
7. తేది: 06.06.2012 న గెజిట్‌లో ప్రచురించబడిన ఫీ నోటిఫికేషన్, తేది 26.03.2024 న NHAI చే అనుమతి పొందిన టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణ రేట్లకు సంబంధించిన లెటరు మరియు కన్సెషన్ అగ్రిమెంట్ యొక్క ఇతర నిబంధనలకు http://nhtis.org ను చూడగలరు.
8. ఏదైనా సమాచారం/ఫిర్యాదులు/సలహాల నిమిత్తం ఈ దిగువ తెలిపిన పేరు మరియు చిరునామాలో సంప్రదించగలరు:

	కన్సెషనర్	ఇండిపెండెంట్ ఇంజనీర్	NHAI యొక్క PIU
ప్రతినిధి పేరు	శ్రీ. కెవియస్‌యస్ శ్రీకాంత్	శ్రీ. వి.ఎస్.ఎస్. సాయికుమార్ సీతంశెట్టి	శ్రీ. పి. నాగేశ్వర రావు
చిరునామా	మేస్సర్స్. జిఎమ్ఆర్ హైదరాబాద్ విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వేస్ ప్రై. లి. టోల్ ప్లాజా - 2, కి.మీ 118+250, కొర్లపహాడ్ గ్రామం కేతెపల్లి మండలం నల్గొండ జిల్లా తెలంగాణ - 508 211.	మేస్సర్స్. అర్వీ అసోసియేట్స్ ఇం.నం. 1-2-270-103/B/7, 1వ అంతస్తు, కృష్ణానగర్ కాలనీ, రోడ్ నం. 03, సూర్యాపేట్, తెలంగాణ - 508213.	నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవే) ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, 25ఎ అండ్ 28ఎ, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ), కాలేజ్ పార్క్ క్యాంపస్ రోడ్ నం. 3, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500 034, తెలంగాణ.
మొబైల్ నెం:	+ 91-7318082840	+ 91-8121003908	+91-9437037066

a) గెజిట్ నెం.జి ఎస్ ర్ (298E): ఫాస్టాగ్ లేని మరియు చెల్లుబాటు కానీ వాహనములు ఫాస్టాగ్ లైన్ లోకి ప్రవేశించిన ఎడల, ఆ వాహన వర్గానికి చెల్లుబాటు అయ్యే రెండింతల రుసుము చెల్లించవలెను. ఫీ రూల్ 4 యొక్క ఫీ సబ్ రూల్ (2) ప్రకారము.
b) NHAI/12013/CO/2019-20/147464: భారతదేశం మొత్తంలో టోల్ చెల్లింపుల కోసం ఫాస్టాగ్ మరింత చొచ్చుకుపోవడం మరియు విస్తృతంగా ఉపయోగించడాన్ని ప్రారంభించడానికి, రిటర్న్ ఛార్జీల తగ్గింపు వంటి టోల్ ప్లాజాపై వర్తించే అన్ని రాయితీలు/ తగ్గింపు, స్థానిక మినహాయింపు ఫాస్టాగ్ ద్వారా మాత్రమే చెల్లించే టోల్ చెల్లింపులకు పరిమితం చేయబడుతుంది.

GMR GROUP - HVE / 9-I / PREM ASSOCIATES - TEL

నేటి నుంచి అందుబాటులో పత్తి విత్తనాలు

● విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 1: జిల్లాలో డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలను ఈనెల 2 నుంచి అందుబాటులో ఉంచుతామని, ప్రతి మండల కేంద్రంలో పాయింట్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ రాజార్షిషా తెలిపారు. శనివారం పట్టణంలోని పలు పత్తి విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. రిజిస్ట్రార్లను తనిఖీ చేసి స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. క్రయ విక్రయాలను పకడ్బందీగా ఉండేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం గోదాంలను సందర్శించి అక్కడున్న స్టాక్‌ను పరిశీలించారు. రిజిస్టర్లలో నమోదు చేసిన ప్యాకెట్ల వివరాలు, అందుబాటులో ఉన్న స్టాకుతో పోల్చి సరిచూశారు. డీలర్లు కూడా వారి సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజార్షిషా మాట్లాడుతూ రైతులు కోరుకుంటున్న రాశి-659 పత్తి విత్తనాలను గత సంవత్సరంకంటే ఎక్కువ ప్యాకెట్లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విత్తన ప్యాకెట్లను కంపెనీ నుంచి తెప్పిస్తున్నామన్నారు. జూన్ 2 నుంచి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. దశల వారీగా రాశీ-659 స్టాకు వస్తుందని, రైతులందరికి కోరిన విత్తనాలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం అనుమతించిన వేరే కంపెనీల విత్తనాలను కూడా కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు.

● కలెక్టర్‌ను కలిసిన డీలర్లు

ఇదిలా ఉంటే అటు ఆగ్రో చిన్న డీలర్లు కలెక్టర్ రాజార్షిషాను కలిసి వారి సమస్యలను విన్నవించారు. పెద్ద వ్యాపారులు బ్లాక్ మార్కెట్‌కు తరలించేలా ముందస్తుగా కంపెనీల నుంచి స్టాక్ తెప్పించుకున్నారన్నారు. దాని కారణంగా చిన్న షాపుల వారికి విత్తనాలు దొరకడం లేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తమకు న్యాయం చేసేలా చూడాలని డీలర్లు కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

● ప్రతీ రైతుకు విత్తనాలు అందేలా చర్యలు

ఆదిలాబాద్ అర్బన్: రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతిరైతుకు విత్తనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ రాజార్షిషా అన్నారు. శనివారం పత్తి విత్తనాలపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 29వేల విత్తనాల ప్యాకెట్స్ వచ్చాయని ఈనెల 2 ఉదయం 7గంటల నుంచి షాపులు అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లాలోనే కాక మండలాల్లో క్లస్టర్ల వారీగా విత్తన షాపులలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చిన విత్తన ప్యాకెట్లు గోదాముల్లో నిల్వ చేసిన వాటిని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, అలాగే స్టాక్ గోదాములకు చేరుకుంది లేనిది ఆ వివరాలు సమర్పించాలని జిల్లా, మండల అధికారులను ఆదేశించారు. వానకాలానికి అవసరమైన వివిధ రకాల విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలపారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో టీమ్‌లను జిల్లా, మండల స్థాయిల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వానాకాలం పంటల ప్రణాళికకు అనుగుణంగా 4లక్షల 16వేల ఎకరాలకు సరిపడా పత్తి, ఇతర రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులకు ఒకే రకం విత్తనాలు తీసుకోకుండా అన్ని రకాల విత్తనాలను తీసుకోవాలన్నారు. అంతకు ముందు ఆదిలాబాద్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపడుతున్న నిర్మాణ పనుల తీరును పరిశీలించారు. ఇందులో అడిషనల్‌కలెక్టర్, ఆర్డీవో, డీఏఓ, ఏడీఏ, తహసీల్దార్లు, ఎంఏవోఎస్, ఏఈవోస్, తదితరులున్నారు.



గోదాంలలో నిల్వ ఉన్న విత్తన ప్యాకెట్లను పరిశీలిస్తున్న కలెక్టర్



ఆశ్రమ పాఠశాలల్లో మరమ్మతులు పూర్తి చేయాలి : ఐటీడీఏ పీవో

ఉట్నూర్, జూన్ 1: ఉమ్మడి జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చేపడుతున్న మరమ్మతులు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్త అన్నారు. స్థానిక కొమురంభీం ప్రాంగణంలోని పీఎంఆర్సీ సమావేశం మందిరంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్రీడా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మరమ్మతుల కోసం కనీస నిధులు అందిస్తామని మరుగుదొడ్లు, స్నానాల గదులు, మంచినీటి వ్యవస్థ, విద్యుత్ సౌకర్యం తదితర చిన్న చిన్న మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుతున్న చిన్నారులను ఆశ్రమ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. పదవ తరగతి పాస్ అయిన గిరిజన విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలో చేర్పించే బాధ్యత ఉపాధ్యాయులది అన్నారు.ఆశ్రమ పాఠశాలలకు నాణ్యమైన సరుకులు సరఫరా చేసే బాధ్యత గిరిజన సహకార సంస్థపై ఉందన్నారు. గిరిజన విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రికార్డులలో రాయాలన్నారు. ఇందులో డిప్యూటీ డైరెక్టర్లు దిలీప్‌కుమార్, రమాదేవి, జిల్లా అధికారులు, మడావి గంగారాం, ఐటీడీఏ ఈఈ రాథోడ్ భీమ్‌రావు, డీఎం రామానాందం, మేనేజర గులాబ్‌సింగ్, జిల్లా క్రీడల అధికారి పార్థసారథి, బండ జీవరత్నం, మీనారెడ్డి, జగన్, ఛాయా, శకుంతల, తదితరులున్నారు.

బీడీ టేకే దార్ల కమీషన్ల పెంపు

బోథ్, జూన్ 1: తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమలలో పని చేస్తూ ఉన్న బీడీ టేకేదారులకు కమిషన్ పెరిగిందని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి.గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి సుత్తారి రాములు తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన బీడీ యాజమాన్యాలు అసోసియేషన్ టేకేదారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన చర్చలు టేకేదారుల కమిషన్ పెంపుకు ఒప్పందం కుదిరిందని వారు తెలిపారు. వెయ్యి బీడీలకు గాను నాలుగు రూపాయల 50 పైసలు పెరిగిందని వారు తెలిపారు. ప్రస్తుతం కమిషన్ వెయ్యి బీడీలకు 22 రూపాయల 60 పైసలు వస్తుందన్నారు. పెరిగిన కమిషన్ ఏప్రిల్ నెల నుంచి అమలులోకి వస్తుందన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి : బీవీఆర్‌చారి

నిర్మల్ కల్చరల్, జూన్ 1: కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తెలంగాణ తల్లి రూపశిల్పి బీవీఆర్ చారి ఆకాంక్షించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో ప్రజలకు రాష్ట్ర అవతరణ పదో వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

SUPER HIT నేడే చూడండి



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

సంగీత్ ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
మల్లికార్జున 70ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి




సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
జగదాంబ - ఘట్‌కేసర్ | కుమార్ 70 - కాచిగూడ | రామకృష్ణ 70 - అబిడ్స్ | ఆరాధన 70 - తార్నాక | రంగ 70 - జీడిమెట్ల | సాయిపూజ 70 - నూరారం
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | వెంకటరమణపద్మావతి - కాచిగూడ | రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ | సంపూర్ణ 70 - వనస్థలిపురం | సినీప్లెక్స్ - ఖైరతాబాద్ | మహేశ్వరి 70 - మహేశ్వరం
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
జగదాంబ - ఘట్‌కేసర్ | కుమార్ ఎ/సి - కాచిగూడ | సంపూర్ణ 70 - వనస్థలిపురం | పుష్ప 35ఎంఎం - కాటేదాన్
మేఘా 70 - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణపద్మావతి - కాచిగూడ | రంగ 70ఎంఎం - జీడిమెట్ల | సాయిపూజ 70 - నూరారం
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ | ఆరాధన 70ఎంఎం - తార్నాక | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్ | సినీప్లెక్స్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | మహేశ్వరి 70ఎంఎం - మహేశ్వరం
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
తాళ్ళూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.40am
SREE SREENIVASA SCREENS RELEASE

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30

కాంగ్రెస్ సర్కారు ఏర్పడ్డాకే..
తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లు ఉంది

» గడచిన దశాబ్దం.. ఓ విషాదం: హరగోపాల్

» గత సర్కారు సాగును పట్టించుకోలేదు: కోదండరాం

రాజేంద్రనగర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లు అనిపిస్తోందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. రాష్ట్రంలో గత దశాబ్దం ఒక విషాదంగా మిగిలిపోయిందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం(పీజేటీఎస్ఏయూ) తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం(టాసా), వర్సిటీ బోధనేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హరగోపాల్ మాట్లాడారు. ఈ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ కార్యదర్శులకు విశ్వవిద్యాలయాల బాధ్యతలను అప్పగిస్తే వారేం చేయగలుగుతారని ప్రశ్నించారు. వ్యవసాయ పరంగా తెలంగాణ అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నా గత ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయలేదని ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. తెలంగాణకు విత్తన భాండాగారం అనే పేరున్నప్పటికీ సన్న, చిన్న కారు రైతులకు మేలు చేసేలా గత ప్రభుత్వం చర్యలు చేపట్టలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చర్యలు, సంప్రదింపులకు తలుపులు తెరవడం హర్షణీయమని అన్నారు.

ఆ పట్టణాల పేర్లు కూడా మార్చాలి

» బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి డిమాండ్

హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయంటూ రాష్ట్ర ప్రభుత్వ లోగోను మార్చిన రేవంత్ సర్కార్ అవే ఆనవాళ్లతో కొనసాగుతున్న కొన్ని పట్టణాలు, జిల్లాల పేర్లు కూడా మార్చాలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ పేరును ఎదులాపురంగా, నిజామాబాద్‌ను ఇందూరుగా, జహీరాబాద్‌ను పెద్దెక్కిలిగా, కరీంనగర్‌ను ఎలగందలగా, సికింద్రాబాద్‌ను లష్కర్ లేదా ఉల్వులుగా, మహబూబ్‌నగర్‌ను పాలమూరుగా, మహబూబాబాద్ పేరును మానుకోటగా మార్చి తెలంగాణ సంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రూపొందించిన కొత్త లోగోలో అమరవీరుల స్థూపం పెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, వారి తల్లి, తండ్రి లేదా భార్యకు ప్రతినెలా రూ. 25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్, ఇళ్ల స్థలాలు అందజేస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నాగేంద్రరావు పదవీ కాలాన్ని పొడిగించొద్దు

» నల్ల బ్యాడ్జీలతో నీటి పారుదల ఉద్యోగుల నిరసన

హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ(ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, క్వాలిటీ కంట్రోల్) బి.నాగేంద్రరావు పదవీ కాలాన్ని ఆర్నెళ్ల పాటు పొడిగిస్తూ వెలువరించిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆ శాఖ ఉద్యోగులు, అధికారులు నిరసన తెలిపారు. శనివారం వీరంతా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. పదవీ విరమణ చేసిన వారిని సలహాదారులుగా, ఓఎస్డీలుగా నియమించుకుంటే తమకెలాంటి అభ్యంతరం లేదని.. కేడర్ పోస్టుల్లో నియమించడం వల్ల సర్వీసులో ఉన్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని, పదోన్నతుల ప్రక్రియకు విఘాతం కలుగుతుందని ఉద్యోగులు మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీఎంవో ఈ మెయిల్‌కు వినతి పత్రాలను పంపించారు. ఈ నెల 7 నుంచి ఈఎన్‌సీ సర్వీసు పొడిగింపుపై నిరసనలు ముమ్మరం చేయాలని సంఘాలు నిర్ణయించాయి. మరోవైపు పదవీ విరమణ చేసిన వారి సర్వీసును పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని హైదరాబాద్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, చక్రధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్‌లు సీఎంకు వినతి పత్రం అందించారు.

ఏసీబీ దర్యాప్తు.. మరింత లోతుగా!

గొర్రెల డబ్బులు పంచుకున్నది అధికారులు, ప్రైవేటు వ్యక్తులేనా? రాజకీయ నేతల ప్రమేయం ఉందా?

» 700కోట్ల అక్రమాలపై త్వరలో నివేదిక

» రాంచందర్, కల్యాణ్ కస్టడీకి కోర్టులో పిటిషన్ వేయాలని ఏసీబీ యోచన

హైదరాబాద్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): గొర్రెల పంపిణీ పథకంలో భారీగా అక్రమాలు జరిగిన విషయం వెలుగులోకి వస్తుండడంతో.. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరపాలని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) భావిస్తోంది. సుమారు రూ.4 వేల కోట్లు ఖర్చు చేసిన ఈ పథకంలో ప్రాథమిక దర్యాప్తులోనే రూ.700కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలడంతో.. లోతుగా దర్యాప్తు జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని యోచిస్తోంది. ఈ మేరకు ఇప్పటివరకు జరిపిన దర్యాప్తు, ఎవరెవరి ప్రమేయం ఎంతవరకు ఉంది అనే వివరాలతో ప్రభుత్వానికి త్వరలో ప్రాథమిక నివేదిక అందజేసి.. తదుపరి దర్యాప్తునకు అనుమతి కోరనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2015లో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించి వేలాది మంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. అయితే గొర్రెల పంపిణీకి సంబంధించిన బిల్లుల చెల్లింపులో అక్రమాలు జరిగాయంటూ ఆంధ్రప్రదేశ్ రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు తొలుత కేసు నమోదు చేశారు. ఆ తరువాత ప్రభుత్వ ఆదేశం మేరకు ఏసీబీ రంగంలోకి దిగింది. అయితే రూ.2.10 కోట్ల అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేపట్టగా.. ఏకంగా రూ.700కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలింది. ప్రైవేటు వ్యక్తులు, దళారులు, ప్రభుత్వ ఉద్యోగుల అరెస్టుతో మొదలై మాజీ మంత్రి ఓఎస్డీ, టీఎస్ఎల్‌డీఏ సీఈవోను అరెస్టు చేసేదాకా వెళ్లింది. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 12 మంది అరెస్ట్ కాగా.. శుక్రవారం అరెస్టయిన తెలంగాణ స్టేట్ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈవో సబావత్ రాంచందర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాజీ ఓఎస్డీ జి.కల్యాణ్‌కుమార్‌లు కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ భావిస్తోంది. వీరిని ప్రశ్నిస్తే మరిన్ని అక్రమాలు, మరికొందరి పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలడంతో.. పరిమిత అధికారం ఉన్న రాంచందర్, కల్యాణ్‌లే ఇదంతా చేశారా? లేక వారి వెనక ఎవరైనా రాజకీయ నాయకుల ప్రమేయం ఉందా? అనే కోణంలో విచారించాలని యోచిస్తున్నారు. ఇందుకోసం.. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వీరిద్దరిని కోర్టు అనుమతితో తమ కస్టడీకి తీసుకునేందుకు ఏసీబీ ప్రత్యేక కోర్టులో వచ్చేవారం పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు వ్యక్తుల్లో మొహిదొద్దీన్, ఆయన కుమారుడిని ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పశుసంవర్ధక శాఖలో ఫైళ్ల మాయంపై కూడా ఆరా తీయనున్నట్లు సమాచారం.



కేసుల వివరాల సేకరణ..

గత ప్రభుత్వ హయాంలో జరిగిన గొర్రెల పంపిణీపై అప్పట్లో పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. ఒక్కో యూనిట్‌లో నిర్దేశించిన జీవాల కంటే తక్కువగా ఇవ్వడం, ఇచ్చిన వెంటనే ఫొటోలు తీసుకుని వెనక్కి తీసుకెళ్లడం, ఇలా అనేక అక్రమాలపై ఈ కేసులు నమోదయ్యాయి. ఆయా పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను ఏసీబీ అధికారులు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. వీటిలో.. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం బావుపేట గ్రామంలో 21 మందికి గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయి. వీరిలో 11 మందికి 2021 ఏప్రిల్ 10న ఏపీలోని గుంటూరు జిల్లా మాచర్ల నుంచి 11 యూనిట్ల గొర్రెలు తీసుకొచ్చారు. గొర్రెల కొనుగోలు కోసం ఏపీకి వెళ్లిన అధికారులతో అక్కడి దళారీ ఒకరు రీ- సైక్లింగ్‌కు ముందస్తు ఒప్పందం కుదుర్చుకున్నాడు. బావుపేట శివారులో గొర్రెలను దించి.. ఒక్కో యూనిట్‌కు రూ.72,500 చొప్పున లబ్ధిదారులకు చెల్లించి.. అధికారుల ధ్రువీకరణ అనంతరం తిరిగి అదే వాహనంలో గొర్రెలను ఏపీకి తీసుకెళ్తుండగా హసన్‌పర్తి పోలీసులు అడ్డుకొని కేసు నమోదు చేశారు. ఇక జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన గొల్ల కురుమలకు ఏపీలోని ప్రకాశం జిల్లా ఒంగోలు, గుంటూరు జిల్లాలోని పిడుగురాళ్ల, వినుకొండ నుంచి గొర్రెలను తీసుకొచ్చి.. లబ్ధిదారులతో ఫొటోలు దిగి, ఒక్కొక్కరికి రూ.70 వేలు చేతిలో పెట్టి.. అదేరోజు సాయంత్రం గొర్రెలను తిరిగి తీసుకెళ్లారు.

మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేసినా..

2021 జనవరి 21న జగిత్యాల జిల్లాలో సాక్షాత్తూ అప్పటి పశుసంవర్థకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ చేసిన యూనిట్లలో కూడా గోల్‌మాల్ జరిగింది. 21 గొర్రెలకు బదులుగా.. 13-16 గొర్రెలు మాత్రమే ఇచ్చి దోకా చేశారు. మొదటి విడతలో అప్పటి ప్రభుత్వం 3.50 లక్షల యూనిట్లు పంపిణీ చేయగా... అత్యధిక యూనిట్ల పంపిణీలో ఇదే తరహాలో దందా జరిగింది. ఈ గొర్రెల దందాలో కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు, రాష్ట్ర పశుసంవర్థకశాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, బ్రోకర్లు... భాగస్వాములైనట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలోని గొల్ల కురుమలకు రూ.75 వేలు చేతిలో పెట్టి.. యూనిట్లు కాజేసిన సంఘటనలు, గొర్రెలతో లబ్ధిదారుల ఫొటోలు తీయించి, వాహనాల్లో తీసుకెళ్లి, రైతులతో అగ్రిమెంటు చేసుకొని, మళ్లీ అవే వాహనాల్లో తిరిగి జీవాలను తీసుకెళ్లిన ఉదంతాలు కోకొల్లలుగా జరిగాయి. 20 గొర్రెలు, ఒక పొట్టేలుకు బదులుగా... చిన్న పిల్లలు, నాణ్యతలేని గొర్రెలు, రోగాల బారిన పడిన జీవాలను కూడా రైతులకు అంటగట్టారు. గొర్రెల రీ- సైక్లింగ్ అక్రమ రవాణాపై అప్పట్లో కేసులు కూడా నమోదయ్యాయి. రాష్ట్ర పశుసంవర్థక శాఖకు చెందిన 24 మంది అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. కొందరు అధికారులను సస్పెండ్ చేశారు. మరికొందరిని ప్రొక్యూర్మెంట్ బాధ్యతల నుంచి తప్పించారు. అప్పుడు జరిగిన అక్రమాలన్నింటిపైనా ఇప్పుడు ఏసీబీ అధికారులు పూర్తి ఆధారాలతో దర్యాప్తు జరుపుతున్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వారిపై ఫిర్యాదు..

రూ.వందల కోట్ల అక్రమాల కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాంచందర్‌ను ఆయన కార్యాలయంలో ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకునేందుకు వెళ్లిన సమయంలో హైడ్రామా చోటు చేసుకుంది. శుక్రవారం తన కార్యాలయానికి వచ్చిన ఏసీబీ అధికారులకు సహకరించేందుకు రాంచందర్ నిరాకరించారు. చివరికి తమ వద్ద ఉన్న ఆధారాలను చూపించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఏసీబీ అధికారుల వెంట బయలుదేరారు. అయితే అదే సమయంలో కొందరు సిబ్బంది రాంచందర్‌కు అనుకూలంగా వ్యవహరిస్తూ ఏసీబీ అధికారుల విధులకు ఆటంకం కలిగించారు. దీంతో వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ఏసీబీ అధికారులు సిద్ధమవుతున్నారు. అత్యంత కీలకమైన కేసు కావడంతో ఎక్కడ, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం లేకుండా, ప్రతిదీ పక్కాగా, చట్టప్రకారం ముందుకెళ్లాలని దర్యాప్తు అధికారులు నిర్ణయించారు. భవిష్యత్తులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉన్నందున.. ఈ తరహా ఇబ్బందులకు ఆస్కారం లేకుండా కూడా ఈ ఫిర్యాదు ఉపయోగపడుతుందని వారు భావిస్తున్నారు.

మమ్మల్నెందుకు పిలవలేదు!

» సీఎం రేవంత్‌కు బండి సంజయ్ ప్రశ్న

» ట్యాంపింగ్ వివాదంపై సీబీఐ విచారణ కోరాలంటూ సీఎంకు లేఖ



న్యూఢిల్లీ, హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల కోసం కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీని ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రం ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన బీజేపీ నేతలను ఎందుకు ఆహ్వానించలేదో చెప్పాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో రాష్ట్ర ఏర్పాటు బిల్లుకు పూర్తిస్థాయిలో మద్దతునిచ్చిన పార్టీ బీజేపీ అని గుర్తు చేశారు. ఢిల్లీలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. బిల్లు ఆమోదం పొందే సమయంలో కేసీఆర్ సభలో లేరని, బిల్లుకు ఓటు కూడా వేయలేదని అన్నారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలను ఆపేందుకు బీజేపీ నేత సుష్మా స్వరాజ్ కృషి చేశారని సంజయ్ చెప్పారు. ఆనాటి ఆత్మహత్యలకు సోనియా, కాంగ్రెస్ పార్టీలే కారణమని ఆరోపించారు. గతంలో రేవంత్ కూడా సోనియాను బలిదేవత అన్నారని గుర్తు చేశారు. కేసీఆర్‌ను ఆహ్వానించడానికి ఉత్సాహం చూపిన రేవంత్ బీజేపీ నేతలను ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనానికి కేసీఆర్ రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్రత నేపథ్యంలో దానిపై సీబీఐ విచారణ కోరాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కేంద్రానికి లేఖ రాసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసుతో తెలంగాణ ప్రతిష్ఠ మసకబారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోకి సీబీఐ ప్రవేశాన్ని నిషేధిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సంజయ్ శనివారం సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ పెద్దలు అధికార పార్టీ సహా ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల హక్కులను మంట కలిపారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ ప్రాత ఉందని వెలుగు చూసినా కనీసం నోటీసులు ఇవ్వకపోవడాన్ని చూస్తుంటే రాష్ట్ర దర్యాప్తు సంస్థల తీరుపై అనుమానాలు కలుగుతున్నాయన్నారు.

పోలింగ్ సరళిపై బీజేపీ నేతల సమీక్ష

లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ ముఖ్యనేతలు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ఇంచార్జి అభయ్ పాటిల్, సంస్థాగత రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, ఎంపీ కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, ఎస్.రాంచందర్‌రావుతో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జులు, ఎంపీ అభ్యర్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిపై సమీక్షించారు. అభ్యర్థుల అభిప్రాయాలను, ప్రచారం సందర్భంగా పార్టీ శ్రేణుల పనితీరును అభయ్‌పాటిల్ అడిగి తెలుసుకున్నారు. ఈ నివేదికను జాతీయ నాయకత్వానికి నేడో, రేపో అందించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.

అర్ధాంతరంగా నిలిచిన తెలంగాణ అమరవీరుల స్తూపం

బోథ్, జూన్ 1: రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే తెలంగాణ ఏర్పాటు కోసం ప్రాణాలు అర్పించిన తెలంగాణ అమరవీరులను స్మృతించేందుకు గాను గత ప్రభుత్వం హయాంలో అమర వీరుల స్తూపాలను నిర్మించాలని నిర్ణయించింది. అప్పట్లో చకచక పనులు సాగిన ఆ తరువాత స్థూపాల నిర్మాణం పనులు నిలిచిపోయాయి. స్థూపాల వైపు పాలకులు గాని అధికారులు కాని కన్నెత్తి చూడకపోవడం స్థూపాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దశాబ్ది ఉత్సవాల వరకైనా స్థూపం నిర్మాణం పనులు పూర్తవుతాయోనని తెలంగాణ ఉద్య మకారులు ఆశించారు. కానీ ప్రభుత్వం మారిన తరువాత స్థూపం నిర్మాణం పనులను పట్టించుకునే వారు లేరని పలువురు పేర్కొంటున్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించండి

బోథ్,జూన్ 1: ఆగస్టు 31 నాటికి ఐదు సంవత్సరాలు నిండిన బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా అంగన్వాడి కార్యకర్తలు కృషి చేయాలని పాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.మధు కోరారు. శనివారం సోనాలలో అంగన్ వాడీ కార్యకర్తలు విద్యార్థుల తల్లిదండ్రులు అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు తల్లి దండ్రులకు వివరించారు. ఉచిత పుస్తకాలతో పాటు డ్రెస్సులు మధ్యాహ్నం భోజనం అందివ్వడం జరుగుతుందన్నారు. ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన అర్హత ఉపాధ్యాయులతో బోధించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పలువులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాణ్యత లోపాలు ఉంటే చర్యలు తప్పవు

బోథ్, జూన్ 1: నియోజకవర్గం పరిధిలోని వివిధ వాగులపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్‌లో నాణ్యత ప్రమాణాలు లేకపోతే చర్యలు తప్పవని ఇరిగేషన్ ఈఈ భీమ్‌రావు పేర్కొన్నారు. శనివారం ఏఈ ప్రకాష్‌తో కలిసి మరలపల్లి సమీపంలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న చెక్ డ్యామ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్మించిన చెక్ డ్యామ్‌ల వల్ల భూగర్భ జలాలు పెరగడం జరిగిందని అంతేగాక నీటి ప్రవాహానికి తట్టుకుని నిలబడ్డాయన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న చెక్ డ్యామ్‌లను పరిశీలించామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నాణ్యత విషయంలో రాజకీయం చేయవద్దన్నారు. వర్షాకాలం కంటే మొదలు గాని పనులు పూర్తయ్యేలా కృషి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు

● నాలుగు ట్రావెల్ బస్సుల సీజ్ : ఎంవీఐ శ్రీనివాస్

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 1: నిబంధనలకు విరుద్ధంగా ట్రావెల్స్ యజమానులు వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎంవీఐ శ్రీనివాస్ అన్నారు. శనివారం నిబంధనలకు విరుద్ధంగా హైదరాబాద్ నుంచి గూడ్స్ తీసుకు వస్తున్న నాలుగు బస్సులను రవాణా శాఖ అధికారులు పట్టుకున్నారు.మావల బైపాస్ వద్ద వాహనాలను తనిఖీ చేసి సీజ్‌చేసి బస్టాండ్‌లో భద్రపరిచారు.అనంతరం ఆర్టీఓ కార్యాలయంలో యజమానులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎంవీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేట్‌ట్రావెల్స్ యాజమానులు నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణి కులతో పాటు గూడ్స్‌ను తీసుకు వస్తున్నారని తెలిపారు.అలాంటి వారిపై నిత్యం తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం జిల్లాలో పత్తి విత్తనాలు అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా బోరజ్ చెక్‌పోస్టు వద్ద కలెక్టర్ ఆదేశాల మేరకు నిత్యం వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు. అదే విధంగా పాఠశాలలు ప్రారంభంకానున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు బస్సులకు సంబంధించిన పూర్తి పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే ఈనెల 12నుంచి పాఠవాలలు ప్రారంభంకానున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల బస్సుల డ్రైవర్లకు ఎంవీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఎంవీఐతో పాటు ఏఎంవీఐ మహేశ్ నిబంధనలు,వాహన పత్రాల గురించి తెలియజేశారు. ప్రతీ ఒక్కరు నిబంధనలు పాటించాలని సూచిం చారు.

ప్రభుత్వ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలు ఎగురవేసేందుకు సిద్ధం

బోథ్, జూన్ 1: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ కారాలయాల యొక్క జాతీయ జెండాలను ఎగురవేసేందుకు కార్యాలయాలు సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగానే కార్యాలయాల ఎదుట జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. తాహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ మండల పరిషత్ లో ఎంపీపీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఉదయం 9 గంటలకు జెండాను ఎగరవేనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.

రుణాల చెల్లింపులో మహిళా సంఘాల పాత్ర అమోఘం

● రీజినల్ మేనేజర్ ప్రభుదాస్

బోథ్, జూన్ 1: ఆదిలాబాద్ జిల్లాలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్న మహిళలు తిరిగి చెల్లించి రెట్టింపు రుణం పొందడం జరుగుతుందని మహిళలు చెల్లించిన రుణం వల్ల బ్యాంకులు అభివృద్ధి చెందడంతో పాటు మహిళా సంఘాలు సైతం అభివృద్ధి చెందాయని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ ప్రభుదాస్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామ బ్యాంకు ఆవరణలో 19 సంఘాలకు కోటి 50 లక్షల రూపాయల రుణాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. బోథ్ బ్యాంకు ద్వారా మహిళలు తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించారని మహిళా సంఘాల వారిని అభినందించారు. ఏ ఒక్క మహిళా సంఘం కూడా డిఫాల్ట్ డిఫెన్స్ సంఘం లేకపోవడం అభినందనీయం అన్నారు. ఐకేపీ సెల్ఫ్ సంస్థలో పని చేస్తున్న వీవోఏలు, ఐకేపీ సిబ్బంది బ్యాంకు సిబ్బంది సమస్య కృషితో ఆర్థిక ఎదుగుదల జరిగిందన్నారు. తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధి పని వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆయన కోరారు. చదువు ప్రాముఖ్యతను గుర్తుంచుకుని పిల్లలను చదివించాలన్నారు. సకాలంలో చెల్లించిన స్వయం సహాయ సంఘాల వారికి వడ్డీ లేని రుణాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి, భీమా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వ్యక్తిగత భీమా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బోథ్ టీజీబీ మేనేజర్ రాథోడ్ ప్రహ్లాద్ మాట్లాడుతూ రుణాలు చెల్లించిన మహిళా సంఘాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంకులో రుణాలు ఇవ్వడంతో పాటు రికవరీ బాధ్యత తమపై ఉంటుందని ఈ విషయంలో మహిళా సంఘాలు సహకరించాలన్నారు. మా బ్యాంకు పేరు రావడం మహిళా సంఘాల కృషేనని పేర్కొన్నారు. ఏపీఎం మాధవతో పాటు సీసీలు, వీవోఏలు బ్యాంకు మిత్రుల సహకారం ఎంతగానో ఉందన్నారు. రానున్న రోజుల్లో ఒక్కో మహిళకు ఐదు లక్షల రుణం ఇచ్చేందుకు ఆస్కారం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సాయి, సమత్, క్యాషియన్ ప్రశాంత్, అకౌంటెంట్ రమేష్, ఐకేపీ సీసీలు పాల్గొన్నారు.



పదిలో మహిళా సంఘాల పిల్లలను సన్మానిస్తున్న టీజీబీ రీజినల్ మేనేజర్

బడిబాటతో ప్రవేశాల సంఖ్య పెంచాలి



బడిబాటలో చేయవలసిన పనులను వివరిస్తున్న ఎంఈవో

ఇచ్చోడ, జూన్ 1: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో చేరేలా బడిబాట కార్యక్రమం చేపట్టాలని మండల విద్యాధికారి ఉదయ్‌రావ్ ఆదేశించారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ ఉపాధ్యాయులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో చేపట్టాలన్నారు. 6నుంచి 14 ఏళ్ల బడిఈడు పిల్లలందరినీ గుర్తించి తగిన తరగతిలో చేర్పించాలన్నారు. గురుకుల, ఆశ్రమ, జిల్లా పరిషత్తు, కేజీబీవీ పాఠశాలల్లో చదువుకోవడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు ఎవరైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే వారు కోరుకున్న పాఠశాలలో విద్యభ్యా సం కొనసాగించేలా అన్ని ఏర్పాట్లు చేయిస్తానన్నారు. అనంతరం తహసీల్దార్ తుకారాం మాట్లాడుతూ.. విద్యాలయాల బలోపేతానికి అన్ని శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు సమిష్టి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీఓ లక్ష్మణ్ మాట్లాడతూ.. డ్రాపౌట్ పిల్లలన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సహకారంతో గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యాభ్యాసం కొనసాగించేలా చూడాలని సూచించారు. జూన్ 2 అవిర్భావ దినోత్సవ వేడుకలకు అధికారులు మాత్రమే హాజరుకావాలని, నాయకులు, ప్రజాప్రతి నిధులు హాజరుకాకుండా చూడాలన్నారు.ఎన్నికల కోడ్ నియామవళి ఉన్నం దున అధికారికంగానే ప్రతి గ్రామంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడు కలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్, ఎంపీఓ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

సిరికొండ, జూన్ 1: వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ ఆర్ శ్రీనివాస్ తెలిపారు. ఎండల తీవ్రత పెరగడంతో భూగర్భ జలాలు అడుగం టిపోతున్న కారణంగా బావుల్లో, బోర్లల్లో నీరులేక తాగునీటికి గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటురన్నారు. ఈ నేపథ్యంలో మిషన్ భగీరథ నీరు రానియెడల ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రజ్యోతి మినీలో "లక్ష్మీపూర్(కే)లో తాగునీటి కోసం కటకట" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు మండలంలోని పోచంపల్లి పంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్(కే) గ్రామంలో పర్యటించి, మిషన్ భగీరథ, ట్యాంకర్ల ద్వారా తాగునీటి పునఃరుద్ధరణకు చర్యలు చేపట్టారు. ప్రతీ గ్రామానికి ప్రతిరోజూ ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈఈ రాజశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జైపాల్, పంచాయతీ కార్యదర్శి స్వప్న నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



లక్ష్మీపూర్(కే)లో తాగునీటిని సరఫరా చేస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

ఘనంగా హనుమాన్ జయంతి

బోథ్, జూన్ 1: హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో పెద్ద హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. వేదపండితులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో పెద్దలరా గుట్టహనుమాన్ ఆలయంలో పుణ్య హవనం, చందన అర్చన నిర్వహించారు.ఈసం దర్భంగా భక్తులు భజన కార్యక్రమాలను నిర్వ హిం చగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లు దగ్ధం



దగ్ధం అయిన ఇళ్లను పరిశీలిస్తున్న ఆర్ఐ లక్ష్మణ్ రావు


ఇంద్రవెల్లి, జూన్ 1: మండలంలోని అంజి గ్రామంలో శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇల్లు దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అంజి గ్రామానికి చెందిన గారుకే రాజేశ్వర్, గారుకే శివాజీ ఇంట్లో విద్యుత్ ఘాతంతో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో చుట్టూ పక్కల వారు వచ్చి మంటలు ఆర్పించడంతో ప్రాణహాని తప్పింది. స్థానికుల సమాచారం మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖడే ఉత్తం, తహసీల్దార్ కార్యాలయ ఆర్ఐ మెస్రం లక్ష్మణ్ రావు ఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా చేశారు. బాధితుడికి ప్రభుత్వం నుంచిసహాయం అందేలా చూడాలని ఈ సందర్భంగా అధికారులను గ్రామస్థులు కోరారు.

అన్నదాతల ఆందోళనలపై ప్రభుత్వం సీరియస్

● విధుల పట్ల నిర్లక్ష్యంతో ఏఈఓ సస్పెన్షన్

ఆదిలాబాద్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): జిల్లా పత్తి రైతుల ఆందోళనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఇందులో భాగంగానే అధికారుల పై చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యింది. గత కొద్ది రోజులుగా ఓ రకమైన పత్తి విత్తనాల కోసం రైతులు ఆందోళనలకు దిగుతున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం పై ప్రతిపక్షాలు విమర్శలకు దిగుతున్నాయి. గత రెండు రోజుల క్రితం రాశి-659 విత్తనాలు దొరకడం లేదంటూ జిల్లా కేంద్రంలోని పంజాబ్‌చౌరస్తాలో రైతులు రాస్తారోకోకు దిగడం చర్చనీయాంశంగా మారింది. జిల్లా కేంద్రానికి చెందిన నిఖిల్ ఫర్టిలైజర్ యజమాని విత్తనాలను ఓ వాహనంలో తరలిస్తుండగా రైతులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీని పై విచారణ జరిపిన వ్యవసాయ శాఖాధికారుల నివేదిక ఆధారంగా పోలీసులు నిఖిల్ ఫర్టిలైజర్ యజమాని పై 420 కేసును నమోదు చేశారు. అలాగే విధుల పట్ల నిర్లక్ష్యం వహించాడన్న కారణంగా యాపల్‌గూడ క్లస్టర్ ఏఈఓ శివచరణ్‌ను జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ చేశారు. ఆదిలాబాద్‌అర్బన్ ఏఓగా పని చేస్తున్న బి.రమేష్‌ను బోథ్ డివిజన్‌కు బదిలీ చేస్తూ అక్కడ పని చేస్తున్న ఏఓ విశ్వమిత్ర ఆదిలాబాద్‌కు బదిలీపై వచ్చారు. అయితే జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య నిర్లక్ష్యం కారణంగానే రైతులకు విత్తనాల కొరత ఏర్పడిందంటూ తెలంగాణ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయనను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 41.6 । కనిష్ఠం 30.5
నిర్మల్ జిల్లా వార్తలు
6
ఆదివారం 2 జూన్ 2024





● కడెం మండలం లింగాపూర్‌లో ఎండ తీవ్రతకు నిర్మానుష్యంగా మారిన రోడ్లు (ఫైల్)



● ఖానాపూర్‌లో ఎండ దాటికి నిర్మానుష్యంగా దర్శనమిస్తున్న తెలంగాణ చౌక్(ఫైల్)

నిప్పుల కొలిమి



● సాయంత్రం 6గం. తర్వాత కూడా భగభగమంటున్న భానుడు

- జిల్లాలో భగ్గుమంటున్న రోహిణి కార్తె
- వారం రోజుల వ్యవధిలో రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతల జాబితాలో నాలుగు సార్లు నిర్మల్ జిల్లా నమోదు
- బయటికి వెళ్తే ఎండ.. ఇంట్లో ఉంటే తప్పని ఉక్కపోత
- సూర్య తాపానికి విలవిల్లాడుతున్న జనం
- వేసవి చివరిలో సైతం సెగ తగ్గని భానుడు
- ఏసీలు, కూలర్లకు మార్కెట్‌లో మరింత డిమాండ్
- అత్యవసరమైతేనే ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటున్న వైద్య, ఆరోగ్య నిపుణులు



ఖానాపూర్, జూన్ 1: జిల్లా ఇంకా నిప్పుల కొలిమిని తలపిస్తూనే ఉంది. రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగి పోతుండడంతో జిల్లావాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. గత వారం రోజుల్లోనే రాష్ట్ర అత్యధిక ఉష్ణోగ్రత నమోదు జాబితాలో జిల్లా మూడుసార్లు చోటు దక్కించుకుందంటే ఇక్కడ పరిస్థితి ఎలా ఉందనేది ఊహించుకోవడం కష్టమేమీ కాదు. రోహిణి కార్తె ఆరంభం నుంచి తన తడాఖా చూపుతోంది. అంతేకాకుండా ఇంట్లో ఉంటే ఉక్కపోత... బయటికి వెళ్తే తీవ్రమైన ఎండను చూసి జనం బెంబెలెత్తిపోతున్నారు. నిత్యం జిల్లాలో 44 డిగ్రీల ఉష్ణోగ్రతల నుంచి 45 డిగ్రీల అత్యధిక పగటి ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో సూర్య తాపానికి జనం విలవిల్లాడుతున్నారు. ఎండ దాటిని తట్టుకొని సేద తీరేందుకు జనం చేస్తున్న ప్రయత్నాలతో ఏసీలు, కూలర్లు, చల్లటి పానియాలకు మార్కెట్‌లో మరింత డిమాండ్ పెరిగింది.

రోహిణి కార్తె భగభగలు

వేసవి కాలాన్ని శిఖరాగ్రానికి తీసుకెళ్లే రోహిణి కార్తె తన స్వభావాన్ని ఈ ఏడాది ఘనంగానే చాటుతోంది. రోహిణి ఎండలకు రోళ్లు సైతం పగులుతాయని పెద్దలు చెప్పే నానుడిని జనం చేసేలా ప్రస్తుత పరిస్థితులు భగ్గుమంటున్నాయి. ఈనెల 25వ తేదీన సూర్యుడు రోహిణి కార్తెలోకి ప్రవేశించిన నాటి నుంచి జిల్లాలో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుతున్నాయి. కనీసం ఒక్క వర్షం అన్న కురిసి వాతావరణం చల్లబడుతుందేమోనని నిత్యం జిల్లావాసులు ఆకాశానికి చూడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. తెల్లవారిందే మొదలు ఉదయం 6 గంటలకే భగ్గుమంటూ భానుడి ప్రతాపం ప్రారంభమవుతుంది. సాయంత్రం 6:30 వరకు సైతం సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతూనే ఉండడంతో నిర్మల్ జిల్లా నిప్పుల కొలిమిని తలపిస్తోంది. రోహిణి కార్తె జూన్ 8వ తేదీ వరకు ఉంటుందని అప్పటి వరకు పరిస్థితి ఇలాగే కొనసాగిస్తే ఇంట్లో ఉన్న వారు సైతం వేడిమిని తట్టుకోలేక వడదెబ్బ బారిన పడే ప్రమాదం పొంచి ఉందని వైద్య ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రుతుపవనాలు ముందస్తుగా వస్తాయన్న వాతావరణ శాఖ సూచనలతో జనం మదికి కాస్త ఉపశమనం కలిగిస్తోంది.

జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు

జిల్లాలో ఎండ తీవ్రత భారీగా ఉందనడానికి జిల్లాలో నమోదవుతున్న భారీ ఉష్ణోగ్రతలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. మే 25వ తేదీ నుంచి నేటి వరకు రాష్ట్రస్థాయిలో నమోదవుతున్న అత్యధిక ఉష్ణోగ్రతల జాబితాలో జిల్లా నాలుగు సార్లు చోటు దక్కించుకుంది. మే 25వ తేదీన రాష్ట్రంలోనే అత్యధికంగా నిర్మల్ జిల్లాలో 45.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా, మే 28వ తేదీన 43.6 డిగ్రీలు, మే 29న 44 డిగ్రీలు, మే 30న 45.1 డిగ్రీల అత్యధిక పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రస్థాయిలో నమోదవుతున్న భారీ ఉష్ణోగ్రతల్లో నిర్మల్ జిల్లా వారం రోజుల వ్యవధిలోనే నాలుగుసార్లు చోటు దక్కించుకున్న నేపథ్యం లో ఇంట్లోంచి అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని వైద్య ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఏసీలు, కూలర్లకు డిమాండ్

వేసవి కాలం చివరిలోనూ సూర్యుడి సెగ తగ్గకపోవడంతో.. ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు నానా ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం మార్కెట్‌లో చల్లటి గాలులను ఇచ్చే పరికరాలకు డిమాండ్ బాగా పెరిగింది. అందుబాగంగా ఏసీలు, కూలర్ల అమ్మకాలు బాగా పెరిగినట్లు చెబుతున్నారు. మార్కెట్‌లో నానాటికి వీటికి డిమాండ్ పెరుగుతుండడంతో ధరలు కూడా గరిష్ఠ స్థాయికి వెళ్తున్నట్లు పలువురు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఏసీలు, కూలర్ల కొనుగోళ్లతో పాటు జ్యూస్ సెంటర్లు, కూల్ డ్రింక్ షాప్‌ల వద్ద సైతం జనం భారీగా చేరుతున్నారు. ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు చల్లటి పానీయాలను తాగి సేద తీరుతున్నారు.

వేడిని తట్టుకునేందుకు కొన్ని జాగ్రత్తలిలా..

- ఇంట్లో వాతావరణం చల్లగా ఉండే విధంగా చూసుకోవాలి.
- ఎండలోకి తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే తగు జాగ్రత్తలు పాటించాలి.
- వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది.
- రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తప్పక తీసుకోవాలి.
- ఒంటికి వదులుగా ఉండే దుస్తులు ధరించాలి. ఎండలో ప్రయాణించే వారు గొడుగు, హెల్మెట్, గ్లాజ్‌లు వాడాలి.
- తీసుకునే ఆహారంలో తగినంత ఉప్పు, నీరు, పోషక విలువలు ఉండే విధంగా చూసుకోవాలి.
- ముఖ్యంగా పసి పిల్లలపై ఎండ ప్రభావం పడకుండా చూసుకోవాలి.

- ఉదయం 8 గంటల లోపే పిల్లలకు స్నానాలు ముగించాలి. పలుచని బట్టలు వేయాలి
- ఎండలో బయటికి వెళ్లే సమయంలో కళ్లద్దాలు వాడాలి.

చిన్న పిల్లలకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించడంతో పాటు వారిని వీలైనంత మట్టుకు నీడ పట్టున ఉండేలా జాగ్రత్త పడాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.



● ఎండ ధాటికి నిర్మానుష్యంగా కనిపిస్తున్న దస్తురాబాద్ మండల కేంద్రం



● జ్యూస్ సెంటర్‌లో పండ్ల రసం తాగుతున్న యువకులు

సంక్షిప్త సమాచారం



మాట్లాడుతున్న ఎంఈవో ముత్యం

'బడిబాటను జయప్రదం చేద్దాం'

కుంటాల, జూన్ 1: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంఈవో ముత్యం అన్నారు. శనివారం స్థానిక విద్యావనరుల కేంద్రంలో బడి బాట కార్యక్రమంపై ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్పించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. ఉపాధ్యాయులు గ్రామాల్లో ప్రతీఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. ఇందులో ఐసీడీఎస్ సూపర్‌వైజర్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

వానల్‌పాడ్‌లో 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

నిర్మల్ కల్చరల్, జూన్ 1: భైంసా మండలం వానల్‌పాడ్ గ్రామంలో శనివారం అత్యధికంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఖానాపూర్‌లో 44.9 డిగ్రీలు, లక్ష్మణచాందలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. జిల్లాలోని ఇతర మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదైంది. అంతేకాకుండా జిల్లాలోని దస్తురాబాద్‌లో 40 డిగ్రీ పగటి ఉష్ణోగ్రత నమోదైందని పేర్కొంది.



సమస్యలు ఉన్న ప్రదేశాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్

దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తాం : మున్సిపల్ చైర్మన్

నిర్మల్ అర్బన్, జూన్ 1: జిల్లాకేంద్రంలోని ప్రియదర్శిని నగర్, బర్కత్‌పురా ప్రాంతంలో శనివారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ స్థానిక కౌన్సిలర్లు ఎర్రవోతు నవనీత సురేందర్, ముజ్జు చౌస్‌లతో కలిసి కాలనీ అంతటా తిరుగుతూ సమస్య ఉన్న ప్రదేశాన్ని పరిశీలించారు. అంతేకాకుండా ప్రధాన మురికి నీటి నాళాలు, రోడ్ల సమస్య పట్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని అత్యవసరం ఉన్న ప్రాంతాల్లో డ్రైనేజీ వర్షపు నీరు సక్రమంగా పోయేలా చర్యలు తీసుకుంటామని, నూతన డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలు చేపడుతామన్నారు.

నేడు కలెక్టరేట్‌లో రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు

● ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా అధికార యంత్రాంగం

నిర్మల్ కల్చరల్, జూన్ 1: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలకు నిర్మల్ జిల్లా కేంద్రం ముస్తాబైంది. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయ ప్రాంగణంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎన్నికల కోడ్ కారణంగా వేడుకలను సాదాసీదాగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 8:45 గంటలకు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అమరవీరుల స్థూపానికి శ్రద్ధాంజలి ఘటిస్తారు. 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ప్రజలనుద్దేశించి కలెక్టర్ సందేశాన్ని అందిస్తారు. 9:15 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తేనీటి విందుతో అవతరణోత్సవాలు ముగుస్తాయి. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని జిల్లా ప్రజలను కలెక్టర్ ఆహ్వానిస్తున్నారు. అదనపు కలెక్టర్లు, ఎస్పీ, ఇతర శాఖల అధికారులు ఈ కార్యక్రమాలో పాల్గొనున్నారు. దశాబ్ది వేడుక ల ఏర్పాట్లలో సిబ్బంది నిమగ్నమైంది. రంగురంగుల దీపాలతో సమీకృత కలెక్టర్ కార్యాలయం దశాబ్ది ఉత్సవ శోభ సంతరించుకుంది.

లక్ష్మణచాంద: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ జానకి శనివారం కోరారు. నేటి ఆదివారం ఉదయం 9 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ఈ ఆవిర్భావ వేడుకలకు అందరూ హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ వేడుకలను మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 8గంటలకు రాష్ట్ర అవతరణ వేడుకలకు అంగరంగ వైభోపేతంగా నిర్వహన ఉంటుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావలని తహసీల్దార్ సోమ శ్రీనివాస్, ఎంపీడీవో పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమ కారులు హాజరుకావలని పిలుపునిచ్చారు.

● కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

నిర్మల్ కల్చరల్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షుడు కే. శ్రీహరి రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 8:45 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



ముస్తాబైన సమీకృత కలెక్టరేట్ కార్యాలయం



వేడుకలకు సిద్ధమవుతున్న వేదిక

ఎల్లమ్మ ఆలయంలో హుండీని ఎత్తుకెళ్లిన దొంగలు

● మంగళ సూత్రం, మట్టెలు కూడా గయాబ్

లక్ష్మణచాంద, జూన్ 1: మండలంలోని వడ్యాల్ గ్రామంలో గల ఎల్లమ్మ ఆలయంలో దొంగలు ఏకంగా హుండీనే ఎత్తుకెళ్లిన సంఘటన శనివారం తెలిసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కనకాపూర్ - వడ్యాల్ గ్రామాల మధ్య మండల రహదారిని ఆనుకుని ఉన్న ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. అంతేకాకుండా అమ్మవారి మెడలో మంగళ సూత్రంతో పాటు మట్టెలు, గిల్టు నగలను దొంగిలించటంతో పాటు హుండీ డబ్బాను కూడా ఎత్తుకెళ్లారు. నగదుతో పాటు వీటి మొత్తం విలువ 30 వేల నుంచి 45 వేల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే డాగ్ స్క్వాడ్ బృందంతో పోలీసులు పరిశీలించారు. మామడ ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో లక్ష్మణచాంద పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఆలయం వద్ద పరిశీలిస్తున్న మామడ ఎస్సై సందీప్, లక్ష్మణచాంద పోలీసులు



అనుమానాస్పదస్థితిలో కాలిన మృతదేహం లభ్యం

బాసర, జూన్, 1: బాసర రైల్వేస్టేషన్ సమీపాన కాలిపోయిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహన్ని శనివారం పోలీసులు కనుగొన్నారు. మృతదేహం సగానికంటే ఎక్కువ కాలిపోయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, ముథోల్ సీఐ మల్లేష్, బాసర ఎస్సై గణేష్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. మృతదేహం చుట్టూ ముళ్లపొదలు మొత్తం కాలి బూడిదయ్యాయి. సంఘటన స్థలం వద్ద దొరికిన కొన్ని ఆధారాలతో పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు.

కాలిపోయిన మృతదేహం భాగాలను సేకరిస్తున్న పోలీసులు



ఈవీఎం గోదాం సందర్శిస్తున్న కలెక్టర్

ఈవీఎం గోదాం సందర్శించిన కలెక్టర్

నిర్మల్ కల్చరల్, జూన్ 1: నిర్మల్ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయ సమీపంలోని ఈవీఎం గోదాంను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శనివారం సందర్శించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ తీసి ఈవీఎంలు పరిశీలించారు. నిరంతరం పటిష్ఠ భద్రత నిర్వహించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, పార్టీల ప్రతినిధులు శ్రావణ్ రెడ్డి, గాజుల రవి, గండ్రత్ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

● ఎన్నికల పరిశీలకుడికి స్వాగతం పలికిన కలెక్టర్

నిర్మల్ కల్చరల్: నిర్మల్ జిల్లా పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు అనిల్ కుమార్ పాండేకు కలెక్టర్ ఆశిష్‌సంగ్వాన్ శనివారం స్వాగతం పలికారు. కలెక్టరేట్‌లో ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. ఓట్ల లెక్కింపు నిర్వహణ, తదితర అంశాలపై చర్చించారు. అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 1: పత్తి సాగులో అధిక సాంద్రతపై రైతులకు కృషి విజ్ఞాన కేంద్రంలో కేవీకే ప్రోగ్రాం అధికారి ప్రవీణ్‌కుమార్ అవగాహన కల్పించారు. రైతులు అధిక దిగుబడులు ఎలా సాధించాలని, ఎరువులు, మందుల వాడకం గురించి వివరించారు. వాతావరణ పరిస్థితులు, తగ్గుతున్న దిగుబడులను పెంచేలా సీఐసీఆర్ నాగ్‌పూర్ ఆధ్వర్యంలో రైతులకు అధిక సాంద్రత సాగు వైపు తీసుకెళ్లేలా చర్యలు చేపట్టారు. జిల్లాలో 230 ఎకరాలను ఎంపిక చేసి ఈ సాగు విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కేవీక శాస్త్రవేత్త రాజశేఖర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పత్తి సాగులో యజమాన్యాల పద్ధతులపై అవగాహన కల్పించామన్నారు. తేలిక పాటి భూముల్లో పాత పద్ధతుల్లో 6నుంచి 8 క్వింటాళ్ల దిగుబడులు వస్తాయన్నారు. దిగుబడులను పెంచే లక్ష్యంతో అధిక సాంద్రత విధానం గురించి రైతులకు వివరించడం జరుగుతుందన్నారు. సాధారణ సాగులో 10 నుంచి 15వేల మొక్కలు నాటుతారని, అధిక సాంద్రత విధానంలో 29 నుంచి 35 వేల వరకు మొక్కలు నాటవచ్చని పేర్కొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

కుంటాల, జూన్, 1 : శనివారం రోజు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయాల్లో ఉదయం నుండే అభిషేకం, అర్చన తదితర కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం హనుమాన్ మాల ధరించిన భక్తులు నెత్తిన ఇరుముడితో కొండగట్టు బయలుదేరి వెళ్లారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఓలా గ్రామంలో హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు